

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,28 మే 2025 | 8 పేజీలు

## మరణించి...జీవించిన

# నున్న శివ





- అవయవదానంతో ముగ్గురికి పునర్జన్మ..
  ఇద్దరికి దృష్టి
- అమరుడైన ద్వారపూడి వాసి నున్న శివ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

విధి వశాత్తు తమ వారు మరణించినా ఎక్కడో ఒకచోట ఏదో ఒక రూపంలో జీవించిఉన్నారన్న తృప్తికుటుంబ సభ్యులను అవయవదానం వైపు నడిపిస్తుంది.. తూర్పుగోదావరి జిల్లా ద్వారపూడికి చెందిన నున్న శివ అనేయువకుడు మరణించగా వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేశారు. ఈచర్యతో ముగ్గురికి పునర్జనము లభించడంతోపాటు, ఇద్దరికీ లోకాన్ని చూసే అవకాశం దొరికింది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన నున్నశివ రాజమండ్రినందు బట్టల దుకాణంలో పనిచేస్తున్నారు.. ఆయన భార్య విజయలక్ష్మి అనపర్తిలో ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తుంది. శివ శనివారం రాత్రి రాజమండ్రి నుండి ద్వారపూడి ఇంటికి వెళ్తూ మార్గం మధ్యలో బైక్ పైనుండి పడిపోయి తలకు తీవ్రమైన గాయమవ్వడంతో స్థానికులు గుర్తించి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స అందించి కుటుంబ సభ్యులకు తెలియచేశారు.. దీంతో వారు శివకు ప్రథమ చికిత్స అనంతరం అక్కడ వైద్యుల సూచన మేరకు సోమవారం కాకినాడలోని ట్రస్ట్ హాస్పిటల్‌కి తీసుకుని వచ్చారు. వైద్యులు పూర్తి

- తరువాయి 2లో..

## యోగాపై గిరిజన గ్రామాల్లో

# అవగాహన కల్పించాలి

- ర్యాలీ ప్రారంభించిన ఐటీడీఏ పీవో సింహాచలం




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో పంచాయతీ, మండల స్థాయిలో యోగాపై ప్రతి గిరిజన గ్రామంలో అవగాహన కల్పించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సూచించారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మంగళవారం రంపచోడవరంలో ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన యోగార్యాలీలో ఐటీడీఏ పీవో కట్టాసింహాచలం పాల్గొన్నారు. అనంతరంఅంబేద్కర్‌సెంటర్లో వివిధశాఖల అధికారులు, సిబ్బందితో ఐటీడీఏ పీవో సింహాచలం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి వ్యక్తి యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యకరంగా ఉండాలని పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా పంచాయతీ స్థాయిలో, మండల స్థాయిలో యోగాపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించే విధంగా సంబంధిత అధికారులకు

- తరువాయి 2లో..

## నీటి పారుదల శాఖలో ఎన్జీవోల జిల్లా వ్యాప్త బదిలీలకు

# శ్రీకారం

- ధవళేశ్వరం సర్కిల్ కార్యాలయంలో మంగళవారం మొదలైన కౌన్సెలింగ్ ప్రక్రియ
- జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది ఎన్జీవోల హాజరు
- 5 సం.లు నిండిన ఉద్యోగులకు తప్పనిసరి బదిలీ
- అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో గతంలో ప్రహసనంగా బదిలీల ప్రక్రియ
- పాతుకుపోయిన ఉద్యోగులకు స్థానచలనం తప్పదంటూ ప్రచారం
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల, సిఫార్సు లేఖలతో బదిలీలకు హాజరైన కొందరు ఉద్యోగులు

2లో..



# నదీ గర్భం నుంచి విగతజీవులై..!







- గోదావరిలో గల్లంతైన వారిలో ఏడుగురి మృతదేహాలు లభ్యం
- మరొక మృతదేహం కోసం గాలింపు
- రోదనలతో మిన్నంటిన గౌతమీ నదీ తీరం

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** గౌతమి గోదావరి తీరం శోక సంద్రంగా మారింది.. ఎంతో బంగారు భవిత ఉన్న తమ బిడ్డలు నదీ గర్భం నుంచి విగత జీవులుగా ఒక్కొక్కరు కనిపించే సరికి కన్నవారు గుండెలవిసేలా రోదనలు మిన్నంటాయి.. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక గౌతమినదీపాయలో వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు సరదాగా ఈతకొడదామని వెళ్లి గల్లంతైన ఎనిమిది మంది యువకుల్లో ఏడుగురు మృతదేహాలు మంగళవారం లభ్యం అయ్యాయి.. ఈ దుర్ఘటన సోమవారం సాయంత్రం నాటికి బయట పడడంతో గల్లంతైన వారి మృతదేహాలు వెలికితీసేందుకు చీకటి తీవ్ర అటంకంగా మారగా మంగళవారం ఉదయం నుంచే పోలీసులు, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రత్యేక బోట్లు ద్వారా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. డ్రోన్లు సాయంతో కూడా పోలీసులు మృతదేహాల ఆచూకీకోసం గాలింపు చర్యలు చేపట్టారు. అమలాపురం, రామచంద్రపురం ఆర్డీవోలు కె.మాధవి, డి.అఖిల,అమలాపురం డీఎస్పీ టీఎస్‌కే ప్రసాద్‌ల పర్యవేక్షణలో పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గజ ఈతగాళ్ల సాయంతో బోట్లు ద్వారా మృతదేహాల గాలింపు చర్యలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో వడ్డి రాజేష్ మృతదేహంలభ్యం అయ్యింది.. ఆతరువాత తీవ్ర గాలింపు చర్యలు చేపడుతున్న నేపథ్యంలోనే ఏడు మృతదేహాలు లభ్యం అయ్యాయి. కాకినాడ జగన్నాథపురంకు చెందిన సబ్బతి క్రాంతి కిరణ్ మృతదేహం లభ్యం

- తరువాయి 2లో..

# నీటి పారుదల శాఖలో ఎన్జీవోల జిల్లా వ్యాప్త బదిలీలకు శ్రీకారం

**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం జిల్లా నలుమూలల నుంచి ఏ.సి. కార్లలో వచ్చిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులతో సందడిగా మారింది. ఎన్జీవోల బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ ప్రక్రియ మంగళవారం ఉదయం ఎస్.సి. కార్యాలయంలో 10 గంటలనుంచి మొదలుపెట్టారు. ఎస్.ఇ., కె. గోపీనాథ్ ఆధ్వర్యంలో ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టారు .గతంలో ఇరిగేషన్ కార్యాలయాలన్నీ ధవళేశ్వరంలోనే ఉండటంతోబదిలీల ప్రక్రియ అనేది ఒక ప్రహసనంగా ఉండేది.సెంట్రల్ డెల్టా,తూర్పు డెల్టా, హెడ్ వర్క్స్ డివిజన్, సర్కిల్ కార్యాలయం మొదలైన అన్ని 300 మీటర్ల వ్యాసార్థం లో ఉండటంతో బదిలీలు, ప్రమోషన్లు పొందినవారు ధవళేశ్వరం దాటి వెళ్లేవారు కాదు. ధవళేశ్వరం లోనే ఉద్యోగం పొంది ధవళేశ్వరంలోనే రిటైర్ అయిన వారు వందల సంఖ్యలోనే ఇప్పటికీ ఉన్నారు. ఎన్జీవోల సంఘాల నాయకులు అసలే కదిలేవారు కాదు. ఇక్కడే పాతుకుపోయి ఉండేవారు. ధవళేశ్వరంలోనే ఉద్యోగాలు చేస్తూ వేరే వ్యాపారాలు, ఫైనాన్స్ లు తిప్పుతూ వడ్డీలకు డబ్బులు ఇవ్వడం, జిరాక్స్ మిషన్లు పెట్టి ప్రభుత్వ కార్యాలయాలకు కాపీలనుసరఫరాచేయడం,కాంట్రాక్టర్లతో సత్సంబంధాలు కొనసాగించడం వంటి ఎన్నో వ్యాపకాలు ఉండేవి. ప్రస్తుతం తూర్పు డెల్టా, సెంట్రల్ డెల్టా కార్యాలయాలు రామచంద్రపురం, అమలాపురం, తదితర ప్రాంతాలకు తరలిపోవడంతో కేవలం హెడ్ వర్క్స్ డివిజన్, సర్కిల్ కార్యాలయాలు మాత్రం ధవళేశ్వరంలో ఉండిపోయాయి. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్లో జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు , ఆడిటర్లు, జూనియర్ అకౌంటెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు స్థాయి వరకు ఉండగా వీరందరూ కాకినాడ, ఏలేశ్వరం, పెద్దాపురం, రామచంద్రాపురం, రంపచోడవరం, వంటి ప్రాంతాల నుంచి వచ్చి కౌన్సిలింగ్లో పాల్గొంటున్నారు. వీరిలో మహిళా ఉద్యోగులు సైతం తాము కోరుకున్న చోటుకు బదిలీలను చేయించుకునేందుకు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెలాఖరు వరకు జరగనుండగా జూన్ రెండున బదిలీల ఫలితాలు వెలువడనున్నాయి. బదిలీలకు కౌన్సిలింగ్లో ఉద్యోగి మూడు చోట్లకు ఆప్షన్లు ఇవ్వాల్సి ఉండగా అందులో ఫైనల్ గా ఎంపిక చేసేందుకు ఎస్.సి. కి అధికారం ఉంది. ఉద్యోగులు తమకు కావలసిన చోటుకు బదిలీ చేసుకునేందుకు పైరవీలను గట్టిగానే చేయించుకున్నట్టు వారిలో వారు చర్చించుకుంటున్నారు. లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చి తాము కోరుకున్న ప్రాంతాలకు వెళ్లేందుకు రకరకాల ప్రయత్నాలు చేపట్టారని ,ఈ కౌన్సిలింగ్కు ఎం.పీ , ఎమ్మెల్యే, మంత్రుల సిఫార్సులు గట్టిగానే సంపాదించుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## నదీ గర్భం నుంచి విగతజీవులై..!

మొదటిపేజి తరువాయి

కాలేదు. ఒక్క మృతదేహం కోసం గాలింపు చర్యలు చేస్తున్నారు.

**ఎప్పటికప్పుడే మృతదేహాల అప్పగింత..**గోదావరిలో మునిగి గల్లంత్కైన ఎనిమిది మంది యువకుల్లో బుధవారం సాయంత్రం నాటికి ఏడుగురి మృతదేహాలు లభ్యం కాగా ఎప్పటికప్పుడు అంబులెన్స్‌లో ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అధికారులు. అక్కడ పోస్ట్‌మార్టం నిర్వహించి మృతదేహాలను వారి కుటుంబికులకు అప్పగించారు.**మృతదేహాల రాకతో అలముకున్న విషాదం..**గోదావరి నదిలో గల్లంతైన వారి మృతదేహాలు ఏడుగురివి లభ్యం కాగా వాటిని వారి గ్రామాలకు తరలించిన నేపథ్యంలోఆ ప్రాంతాలలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. కాకినాడ, మండపేట, ఐ.పోలవరం, శెరులంక ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించినఅధికారులు లభ్యం అయిన ఏడుగురు మృతదేహాలను వారి కుటుంబికులకు అప్పగించారు. కులపాక రోహిత్(19) స్వగ్రామం మండపేట మండలం ఆర్తమూరు కాగా కె.గంగవరం మండలం శేరిలంకకు ఎలిపే రమేష్,ఐ.పోలవరం మండలం ఎర్రగరువుకు చెందిన వడ్డి మహేష్ (14)పదోతరగతి,వడ్డిరాజేష్(15),కాకినాడ జగన్నాథపురం గోలీల పేట యాళ్లవారి గరువు ప్రాంతానికి చెందిన సబ్బతి పాల్ అభిషేక్,కాకినాడ రూరల్ తూరంగి మీసాల చిన్నయ్యపేటకు చెందిన సాయి మహేష్(18), శేరులంకకు చెందిన పంపా మహేష్, కాకినాడకు చెందిన తాటిపూడి నితీష్‌లు మొత్తం ఏడుగురు మృతదేహాలు స్వగ్రామాలకు పంపించారు. అయితే సబ్బతి క్రాంతి కిరణ్ మృతదేహం మాత్రం లభ్యం కాలేదని అధికారులు తెలిపారు.

## ఆర్.టి.సి. బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### మరింత పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని ఆదేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఆర్.టి.సి. బస్టాండ్‌లో మరింత పరిశుభ్రత చోటుచేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్ టిసి అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.మంగళవారం ఏలూరు కొత్త బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏలూరు బస్టాండ్‌లోని ప్లాట్ ఫారమ్ లను పరిశీలించారు.బస్టాండు పిల్లర్లపై ఉన్నటువంటి బస్సుల సమయ వేళలను తనిఖీ చేశారు.బస్టాండ్‌లోని పలుస్టాల్స్‌ను సందర్శించి స్టాల్స్‌లో ఉన్న తినుబండారాల ప్యాకెట్లపై తయారీ, ముగింపు(ఎక్స్పైరీ) తేదీలను పరిశీలించారు.అక్కడనుండి విచారణ కేంద్రాన్ని సందర్శించారు.బస్టాండ్‌లోని క్యాంటిన్‌కు వెళ్లివంటశాలలో ఆహార పదార్థాల తయారీ విధానాన్ని పరిశీలించారు.అక్కడఉన్న ప్రయాణికులను క్యాంటిన్‌లో తినుబండారాల నాణ్యతను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా మరుగుదొడ్ల పరిశుభ్రతని పరిశీలించి, బస్టాండు శుభ్రతకి ప్రయాణికులకి మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని,శ్రీ సత్య సాయి వాటర్ ప్లాంట్ ని సందర్శించారు. రిజర్వేషన్ కౌంటర్‌ని తనిఖీ చేసి రిజర్వేషన్ సౌకర్యాల గురించి ఆరా తీశారు.అలాగే ప్లాట్ ఫారమ్‌పై ఉన్న బస్సుల్లోకి ఎక్కి సౌకర్యాలు గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు.కండక్టర్లు వాడుతున్న టిమ్ మిషన్ల ద్వారా యూపీఐ పేమెంట్ జరుగుతున్నాయా? అని అడిగి వారికి తగిన సలహాలు సూచనలు అందించారు.త్వరలో మళ్లీ బస్టాండ్ తనిఖీకి వస్తానని అప్పటికి మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి,బస్ స్టేషన్ మేనేజర్ కె.వి కుమారి, పిఆర్ఓ నరసింహం పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు

**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్‌లోని జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో మంగళవారం జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను నివేదించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టు బడులు, యూనిట్ల స్థాపపై అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగు పెట్టాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.

రైసు మిల్లులు, ఆక్వా, క్వాయర్ సెక్టారుకు సంబంధించి నూతన ఉత్పత్తులు, నూతన ఆలోచనలు, ఎగుమతుల అవకాశాలు చర్చించేందుకు త్వరలో ఒక వర్కు షాపు నిర్వహించాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావుకు జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు.

అసంఘటిత కార్మికులు అందరిని పిఎంజేజేబివై, పియం ఎస్బిఐ భీమా పథకం కింద నమోదు చేసేందుకు సంబంధిత అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ 9552300009 ద్వారా పరిశ్రమలకు సంబంధించి 13 సేవలు అందుబాటులో ఉన్నాయని సంబంధిత సమాచారాన్ని హోర్డింగ్స్, బ్యానర్స్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

వచ్చే సమావేశానికి కమిటీ సభ్యులు ఇండస్ట్రియల్ అసోసియేషన్లు తప్పనిసరిగా తాజా నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల శాఖ ప్రగతి పై సమీక్షిస్తూ గత నెల 19వ తేదీ నుండి ఇప్పటివరకు వివిధ శాఖల అనుమతుల కోసం 209 ధరఖాస్తులు రాగా 199 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, మరో 9 ధరఖాస్తులు పరిష్కరించవలసి ఉందన్నారు.

1 ధరఖాస్తు తిరస్కరించడం జరిగిందన్నారు.సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు ప్రోత్సాహం ఎం ఎస్ ఎం ఈ వివిధ రాయితీ పాలసీ కింద 49 మంది యూనిట్లకు 85 లక్షల రూపాయలు మంజూరుకు అనుమతించడం జరిగిందన్నారు. పిఎంఈజీపి పథకం కింద యూనిట్ల స్థాపనకు 568 దరఖాస్తులను బ్యాంకులకు పంపగా 342 యూనిట్లు మంజూరు అయ్యాయని 317 స్థాపించడం జరిగిందని, మిగతావి కూడా త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## మరణించి... జీవించిన నున్న శివ

మొదటిపేజి తరువాయి

స్థాయిలో పరీక్షలు నిర్వహించి శివకు బ్రెయిన్ డెడ్ అయిందని బ్రతకడం అసాధ్యమని తేల్చేశారు. శివఅన్నయ్యనున్న వీరబాబు, వదినశిరీష (ఉపాధ్యాయురాలు) చేయూత సంస్థలో సభ్యులుగా కొనసాగడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యుల ద్వారా తెలుసుకున్న తర్వాత చేయూత రవికుమార్‌కి విషయాన్నితెలియచేశారు.

అనంతరం చేయూత సంస్థ అధ్యక్షుడు రవికుమార్ ట్రస్ట్ హాస్పిటల్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోఆర్డినేటర్ స్వాతితో సంప్రదించి అతని భార్య విజయలక్ష్మి, తల్లి వెంకటరమణను కలిసి అవయవదానంపై అవగా హన కల్పించారు. రెండు కిడ్నీలలో ఒకరికి వైజాగ్ కిమ్స్,మరొకటి ట్రస్ట్‌హాస్పిటల్,లివర్‌ను ట్రస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారికి, కళ్ళను బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ వారికి అందచేయడం జరుగుతుందని ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డా.ఎస్.సి.హెచ్. రామకృష్ణ తెలిపారు. మంగళవారం సాయంత్రం7:30గంటలకు ట్రస్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, కాకినాడ నుండి మృతదేహ దాత నున్నా శివ (బ్రెయిన్ డెడ్) నుండి ప్రతిస్పందన కలిగిన కిడ్నీని విజయవంతంగా తీసి,కిమ్స్ హాస్పిటల్, విశాఖపట్నంలోని అవయవ గ్రహీతకు ప్రతిరోపణ చేయడానికి గ్రీన్ ఛానల్ ద్వారా రవాణా చేయబడుతోంది. ఈ ప్రాసెస్‌లో పోలీసు శాఖ ప్రత్యేక సహకారంతో, ట్రాఫిక్ ఆంక్షలు లేకుండా అత్యవసరంగా రవాణా జరగనుంది. ఇది ఒక ప్రాణాన్ని రక్షించే మహత్తరమైన చర్యగా నిలుస్తోంది.

జీవదాన్ విధానాన్ని అనుసరించిఅన్నిచట్టపరమైన విధానాలు పాటించబడ్డా యి. అవయవ రవాణా కోసం ప్రత్యేకంగా సిద్ధపరచిన అంబులెన్స్‌లో వైద్య బృందం కూడా తోడుగా ఉంటుంది. ఇది కాకినాడ ప్రజల అభిమానం మరియు అవగాహనను ప్రతిబింబించే ఉదాహరణగా నిలుస్తోంది. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన మృతదేహ దాతకుటుంబానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. గ్రీన్ చానల్ ద్వారా అవయవ రవాణాకు సహాయ సహకారాలు అందిస్తున్న కాకినాడ జిల్లా ఎస్పీకి, పెద్దాపురం డిఎస్పీకి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు.

## యోగాపై గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పించాలి

మొదటిపేజి తరువాయి

ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పదివేల మందితో మెగా యోగా కార్యక్రమం నిర్వహించేవిధంగాచర్యలు చేపట్టడం జరుగుతుందన్నా రు. మే 21వ తేదీ నుండి జూన్ నెల 21వ తేదీ వరకు ఏజెన్సీ మండలాలపరిధిలోయోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రపంచంలోనే యోగాకు మంచి గుర్తింపు ఉందన్నారు.

ప్రతీ వ్యక్తిరోజుయోగా చేసి ఆరోగ్యాలు కాపాడుకోవా లన్నారు. ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి మాత్రమే కాదని ప్రతి వ్యక్తి యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాలు,ఇతర జిల్లాల్లో కరోనా కేసులు నమోదవుతున్నాయని, కాబట్టి ప్రతి వ్యక్తి మాస్కులు ధరించడంతో పాటు మనిషికి మనిషికి మధ్య సామాజిక దూరం పాటించాలన్నారు. అదేవిధంగా తరచూ శానిటైజర్లతో చేతులు శుభ్రపర్చుకోవాలని, అదే విధంగా కరోనా పై ఏజెన్సీలో ప్రజలందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రాజెక్ట్ అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎంపీడీవో యస్.శ్రీనివాసరావుదొర,డిప్యూటీ తాసిల్దార్ షేక్ జిలానీ, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, సిడిపిఓ సంధ్యారాణి, ఐటీడీఏ ఎస్ఓ టి.మార్తమ్మ, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ బి.కిషోర్, మండల వ్యవసాయశాఖ అధికారి కె.లక్ష్మణ్, సీనియర్‌అసిస్టెంట్లు వెంకటేశ్వం రావు, శ్రీనివాస రావు, రాజన్, పల్లాల భీమిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, వైటిసి మేనేజర్ సుధీస్,పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఏపి ఈఏపిసెట్-2025 పరీక్ష

AP EAPCET 25_19th to 27th May Attendance Report

| | Agriculture and Pharmacy | | | Engineering & Pharmacy | | | Total EAPCET 2025 | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| State | Total Allotted | Total Present | Attendance % | Total Allotted | Total Present | Attendance % | Total Allotted | Total Present | Attendance % |
| Andhra Pradesh | 80620 | 74659 | 92.61 | 269926 | 258102 | 95.57 | 350546 | 332761 | 94.93 |
| Telangana | 1217 | 801 | 65.82 | 10685 | 6738 | 61.80 | 11902 | 7539 | 63.34 |
| | 81837 | 75460 | 92.21 | 280611 | 264840 | 94.38 | 362448 | 340300 | 93.89 |
| District | Total Allotted | Total Present | Attendance % | Total Allotted | Total Present | Attendance % | Total Allotted | Total Present | Attendance % |
| ANAKAPALLE | 382 | 361 | 94.50 | 949 | 921 | 96.63 | 1331 | 1282 | 96.32 |
| ANANTAPUR | 5656 | 5168 | 91.37 | 16658 | 15907 | 95.43 | 22314 | 21075 | 94.45 |
| ANNAMAYYA | 2492 | 2350 | 94.30 | 9824 | 9444 | 95.95 | 12316 | 11794 | 95.76 |
| BAPATLA | 1102 | 1036 | 94.01 | 3409 | 3304 | 97.15 | 4511 | 4340 | 96.21 |
| CHITTOOR | 1746 | 1585 | 90.78 | 6133 | 5802 | 94.57 | 7879 | 7387 | 93.76 |
| EAST GODAVARI | 2585 | 2387 | 92.34 | 7649 | 7416 | 96.84 | 10234 | 9803 | 95.79 |
| ELURU | 2002 | 1899 | 94.86 | 4874 | 4700 | 96.39 | 6876 | 6599 | 95.97 |
| GUNTUR | 4141 | 3842 | 92.78 | 21590 | 20765 | 96.10 | 25731 | 24607 | 95.63 |
| KAKINADA | 3683 | 3431 | 93.16 | 8987 | 8666 | 96.37 | 12670 | 12097 | 95.48 |
| KONASEEMA | 1601 | 1510 | 94.32 | 4036 | 3891 | 96.43 | 5637 | 5401 | 95.81 |
| KRISHNA | 1159 | 1094 | 94.39 | 5068 | 4890 | 96.61 | 6227 | 5984 | 96.10 |
| KURNOOL | 6370 | 5972 | 93.75 | 12522 | 11855 | 94.64 | 18892 | 17827 | 94.36 |
| NANDYAL | 2849 | 2655 | 93.19 | 5409 | 5205 | 95.82 | 8258 | 7860 | 95.18 |
| NTR | 6802 | 6208 | 91.27 | 37748 | 35325 | 93.53 | 44550 | 41533 | 93.23 |
| PALNADU | 1928 | 1802 | 93.46 | 9214 | 8944 | 97.13 | 11142 | 10746 | 96.45 |
| PRAKASAM | 3387 | 3127 | 92.32 | 11007 | 10603 | 96.32 | 14394 | 13730 | 95.39 |
| NELLORE | 2647 | 2448 | 92.48 | 8913 | 8558 | 96.02 | 11560 | 11006 | 95.21 |
| SRI SATHYA SAI | 408 | 389 | 95.34 | 1021 | 980 | 95.98 | 1429 | 1369 | 95.80 |
| SRIKAKULAM | 3864 | 3571 | 92.42 | 9434 | 9062 | 96.17 | 13298 | 12633 | 95.00 |
| TIRUPATI | 4933 | 4582 | 92.88 | 17545 | 16728 | 95.28 | 22478 | 21310 | 94.80 |
| VISAKHAPATNAM | 9137 | 8340 | 91.28 | 32025 | 30505 | 95.28 | 41162 | 38845 | 94.37 |
| VIZIANAGARAM | 4305 | 4004 | 93.01 | 11110 | 10749 | 96.66 | 15415 | 14753 | 95.71 |
| WEST GODAVARI | 4017 | 3712 | 92.41 | 11717 | 11328 | 96.43 | 15734 | 15040 | 95.59 |
| YSR | 3424 | 3186 | 93.05 | 13084 | 12554 | 95.92 | 16508 | 15740 | 95.35 |
| Hyderabad | 1217 | 801 | 65.82 | 10685 | 6738 | 61.80 | 11902 | 7539 | 63.34 |
| Grand Total | 81837 | 75460 | 92.21 | 280611 | 264840 | 94.38 | 362448 | 340300 | 93.89 |

**కాకినాడ, మేజర్** : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఎనిమిదవ రోజు మే 27వ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్ష మంగళవారం ఉదయం సెషన్‌తో విజయవంతంగా పూర్తయినట్లు ఉపకులపతి వివరించారు. ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులకు, యూనివర్సిటీ అధికారులకు, కన్వీనర్కు, కో-కన్వీనర్లకు, కో-ఆర్డినేటర్లకు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి, ఏపి ఆన్‌లైన్ మరియు టిసిఎస్ ప్రతినిధులకు, సిబ్బందికి, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు. జెఎన్‌టియుకె కాకినాడకు ఏపి ఈఏపిసెట్-2025 నిర్వహణా బాధ్యతలను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.కె.మధుమూర్తికి ఉపకులపతి ధన్యవాదాలు తెలియజేశారు.

అగ్రికల్చర్& ఫార్మసీ విభాగానికి సంబంధించి మంగళవారం ఉదయం ప్రాథమిక 'కీ'ను విడుదల చేయడంతో పాటు విద్యార్థి యొక్క రెస్పాన్స్ షీట్స్‌ను వెబ్‌సైట్‌లో పొందుపర్చడం జరిగిందని, ఈనెల 29వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ప్రాథమిక 'కీ'పై విద్యార్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటేతెలియజేయవచ్చునన్నారు.అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి బుధవారం ఉదయం 10గంటలకు ప్రాథమిక 'కీ'ను విడుదల చేస్తామని, దీంతో పాటు రెస్పాన్స్ షీట్స్‌ను వెబ్‌సైట్‌లో పొందుపర్చడం జరుగుతుందని, ఈనెల 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ప్రాథమిక 'కీ'పై విద్యార్థులకు ఏమైనా అభ్యంతరాలుఉంటేతెలియజేయవచ్చునని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు పేర్కొన్నారు.ఏపి ఈఏపిసెట్-2025కు సంబంధించి ఇంజనీరింగ్ విభాగానికి అన్ని సెషన్‌లకు కలిపి 2,80,611 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2,64,840 మంది పరీక్షకు హాజరయ్యారని, 15771మంది గైర్హాజరు కాగా 94.38శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అగ్రికల్చర్ & ఫార్మసీ విభాగానికి సంబంధించి అన్ని సెషన్‌లకు 81,837 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 75,460 మంది పరీక్షకు హాజరయ్యారని, 6377మంది గైర్హాజరు కాగా 92.21శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 3,62,448 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3,40,300 మంది పరీక్షకు హాజరయ్యారని, 22148మంది గైర్హాజరు కాగా 93.89 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

అదేవిధంగా కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి అన్ని సెషన్‌లకు కలిపి 8,987 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 8,666 మంది పరీక్షకు హాజరయ్యారని, 321మంది గైర్హాజరు కాగా 96.37శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.

అగ్రికల్చర్ & ఫార్మసీ విభాగానికి సంబంధించి అన్ని సెషన్‌లకు 3,683 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3,431 మంది పరీక్షకు హాజరయ్యారని, 252మంది గైర్హాజరు కాగా 93.16శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 12,670 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 12,097 మంది పరీక్షకు హాజరయ్యారని, 573మంది గైర్హాజరు కాగా 95.48 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ తెలిపారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఎనిమిదవ రోజు మంగళవారం ఉదయం 27,992 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26,281 మంది పరీక్షకు హాజరయ్యారని, 1711మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్-2025 కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 93.89శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఎనిమిదవ రోజు మంగళవారం ఉదయం 901 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 866 మంది పరీక్షకు హాజరయ్యారని, 35మంది గైర్హాజరు కాగా మొత్తం 96.12శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ తెలిపారు.ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి 25% వెయిటేజీ మార్కులను ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా తీసుకోనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు కాకుండా ఐసిఎస్ఈ, సిబిఎస్ఈ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, డిప్లమో మరియు ఇతర బోర్డులకు చెందిన 10+2 విద్యార్థులు తమ ఇంటర్ మార్కులను ఏపి ఈఏపిసెట్-2025 వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.in ద్వారా డిక్లరేషన్ ఫారంలో అప్‌లోడ్ చేయవలసి ఉంటుందని, తద్వారా వారికి ర్యాంకులు కేటాయించడం జరుగుతుందని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి ర్యాంకుల ప్రక్రియ చేయడానికి 25% వెయిటేజీ ఉంది కాబట్టి పరీక్షకు హాజరైన ఇతర బోర్డుల విద్యార్థులు ఈనెల 30వ తేదీలోపు తప్పనిసరిగా తమ మార్కులకు అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు.

# కోనసీమలో సిఎం చంద్రబాబు పర్యటన



అమలాపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 31వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముమ్మిడివరం కాట్రేనికోన మండలాలలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి పర్యటనల బృంద సభ్యులు, జిల్లాస్థాయి అధికారులతో స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశమై పర్యటన ఏర్పాట్లపై ముందస్తుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31న ముఖ్యమంత్రి చెయ్యేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.తొమ్మిది కోట్ల 88 లక్షలతో చేపట్టిన చెరువు పూడికతీత పనులు పరిశీలించి స్థానికంగా ఉపాధి కూలీలలో పింఛన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రజా వేదిక వద్ద. ప్రభుత్వ, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన (పి4) పథక బంగారు కుటుంబం లబ్ధిదారులు, మార్గదర్శకులను ముఖ్యమంత్రి ఆప్యాయంగా మర్యాద పూర్వకంగా పలకరించి ముచ్చటిస్తూ కోనసీమ జిల్లాలో (పి4) పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. తొలుత ముఖ్యమంత్రి హెలిప్యాడ్ చేరుకొని స్థానిక ప్రజా ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారని, తదుపరి చెరువు పూడికతీత పనులు పరిశీలించి స్థానికంగానే పింఛన్లు లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తారన్నారు.

తదుపరి ప్రజావేదిక చేరుకుని పి4 పథకాన్ని ప్రారంభించి సభలో ప్రసంగిస్తారన్నారు. చివర్లో వేదిక వద్దే పార్టీ ప్రతినిధులతో సమావేశం అవుతారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని, సీఎంఓ కార్యాలయ ప్రతినిధులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారని వీరి పర్యటన అనంతరం పర్యటనకు సంబంధించి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం ఫైనలైజ్ కావలసి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి,ద్వామా పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, ఆర్డీవోలు పి.శ్రీకర్, కే.మాధవి, డిఎల్‌డివో రాజేశ్వరరావు, సీఎంఓ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి మంగళవా విశాఖపట్నం జోగావానిపాలెంకు చెందిన పలపాల గంగాధరరావు, అన్నపూర్ణ దంపతులు రూ.10,116లు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# ర్యాలీ గ్రామంలో పాము కాటుకు బాలుడు మృతి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన ఒక బాలుడు పాము కాటుకు గురై మృతి చెందాడు. వివరాల ప్రకారం ర్యాలీ గ్రామానికి చెందిన జనిపిరెడ్డి మోహన్ నాగ సూర్య (5) ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో మంగళవారం మధ్యాహ్నం పాము కాటు వేసింది.

దీంతో అస్వస్థతకు గురైన బాలుడిని స్థానిక ఆర్.ఎం.పి వైద్యుని దగ్గరికి తీసుకువెళ్లి చూపించారు. మెరుగైన వైద్యం కోసం కొత్తపేట ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదు. బాలుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నత్త నడకన సైఫన్ నిర్మాణ పనులు

**- ట్రాఫిక్ మళ్లింపుతో ఇక్కట్లు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : లొల్ల, మెర్లపాలెం, వాడపల్లి గ్రామాల ముంపు సమస్యకు పరిష్కారానికి నిర్మిస్తున్న సైఫన్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. దశాబ్దాల కాలంగా ఖరీఫ్ సీజన్లో ముంపు సమస్య ఎదుర్కొంటున్న మూడు గ్రామాల రైతాంగం ఇక్కట్లు తీర్చేందుకు ప్రభుత్వం రూ.2.34 కోట్లు నిధులు మంజూరు చేయడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో పనులు ప్రారంభించారు. అయితే పనులు నత్తనడకన సాగడంపై రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో కాలువలకు సాగునీరు వదిలే అవకాశం ఉన్నందున ఈ ఏడాదికి పనులు పూర్తికావని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క సైఫన్ నిర్మాణ పనుల్లో బాగంగా ట్రాఫిక్ మళ్లించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆత్రేయపురం లాకులు లొల్ల గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రోడ్డుపై రాకపోకలు నిషేధించారు. దీంతో కోనసీమ తిరుమల వాడపల్లికి వచ్చే భక్తులు, రావులపాలెం నుండి రాజమండ్రి వెళ్లే వాహనాలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రావులపాలెం నుండి రాజమండ్రి వెళ్లే ప్రయాణికులు వాడపల్లి మీదుగా ట్రాఫిక్ మళ్ళించారు. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ శాఖ అధికారులు పనులపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ సకాలంలో సైఫన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పవన్ కళ్యాణ్ వచ్చారని... ప్రక్షాళన చేస్తారని

- శివాలయానికి "సూట్ కేస్" చైర్మన్
- శ్రీపాదవల్లభ ఆలయానికి "సీల్డ్ కవర్" చైర్మన్
- రాజకీయ నేతలకు అలంకార ప్రాయంగా మారిన ఆలయ పదవులు
- ఆలయాల చైర్మన్, సభ్యులుగా ఆధ్యాత్మిక వేత్తలను నియమించాలని డిమాండ్
- పవన్ కళ్యాణ్ ప్రక్షాళన చేయాలంటున్న భక్తులు



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** పిఠాపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీపాద వల్లభ,శ్రీ కుక్కుటేశ్వర ఆలయాలపై రాజకీయ నేతల సవారీ పరిపాటిగా మారింది. ఏ పార్టీ అధికారంల ఉంటే ఆ పార్టీలకు చెందిన నాయకులకు ఆలయ చైర్మన్ మరియు పాలక మండలి సభ్యుల పదవులను కట్టబెట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయాల్లో పాలక మండలి ఏర్పాటు నుండి ఇదే ఒరవడి కొనసాగుతుంది. పిఠాపురానికి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఉండడంతో ఇప్పుడు ఆ విధానం మారుతుందని, సనాతన ధర్మానికి పెద్దపీట వేస్తున్న పవన్ కళ్యాణ్ గత విధానాలకు స్వస్తి పలికి, ప్రక్షాళన చేస్తారని భావిస్తున్న తరుణంలో ఆలయాలపై రాజకీయ నేతలు కూర్చునేందుకు నీకు రెండు నాకు నాలుగు అంటూ వరుస సమావేశాలు నిర్వహించడం ఆవేదన కలిగించే అంశం. ఆధ్యాత్మిక క్షేత్రం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానానికి సూట్ కేస్ చైర్మన్, శ్రీ పాద వల్ల ఆలయానికి సీల్డ్ కవర్ చైర్మన్ రాబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆలయ చైర్మన్లు మరియు పాలకమండలి సభ్యులుగా కూర్చునేందుకు కూటమి పార్టీలలోని నేతలు తెర వెనుక పావులు కదుపుతూ వరుస సమావేశాలు నిర్వహిస్తు బిజీ బిజీగా ఉన్నారు. ఆలయాలలో రాజకీయ నేతల ప్రమేయం, పెత్తనం కారణంగా కీలకమైన ఉత్సవాల సమయంలో సామాన్యభక్తులకుచోటు దక్కకపోవడం, ఆలయనిత్య వ్యవహారాలలో రాజకీయ నేతలు జోక్యం చేసుకోవడం ఆవేదన కలిగించే అంశమని ఆధ్యాత్మిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిఠాపురంలోని ప్రముఖ ఆలయాలపై పవన్ కళ్యాణ్ మరింత దృష్టిసారించి ఆలయ పాలక మండలిలో సభ్యులుగా, చైర్మన్లుగా భక్తి భావంగల వారిని, సామాజిక వేత్తలను, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారిని, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడే వారిని నియమించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తుంది. పిఠాపురంలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఆలయాలలో రాజకీయ నేతల ప్రమేయాలను తగ్గించి ఆధ్యాత్మికత వెల్లువిరిసే విధంగా సనాతన ధర్మ పరిరక్షణకు పూనుకున్న పవన్ కళ్యాణ్ ముందడుగు వేయాలని భక్తులు కోరుకుంటున్నారు. ఈ విధమైన ఒరవడి పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గంలోనుంచే చేపట్టాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతం జరిగిన దానిని విడిచిపెట్టి ఇకనుండి అయినా ఆలయాలలో రాజకీయ నేతల పెత్తనాన్ని ప్రాతినిధ్యాన్నితగ్గించాలని భక్తులు కోరుకుంటున్నారు.

# విజ్జన వేణుబాబు జ్ఞాపకార్థంగా వాటర్ ట్యాంక్ బహూకరణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఇండస్ట్రియల్ కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్‌కు వాటర్ ట్యాంక్ పాడై ఉండడం గమనించి వారి నాన్నగారైన విజ్జన వేణు బాబు జ్ఞాపకార్థం సందర్భంగా స్థానిక వాటర్ ప్లాంట్ 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ విజ్జన వేణుబాబు జ్ఞాపకార్థం సందర్భంగా బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ధవళేశ్వరం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. గణేష్ చేతుల మీదగా మినరల్ వాటర్ ప్లాంట్‌కి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విజ్జన కుటుంబ సభ్యులు మరియు దశరథ రామయ్య, భీమేశ్వరరావు, దాదా మీయ, జిన్ని బాబు, నాగేశ్వరరావు, మల్లేశ్వరరావు, రత్న కుమార్, ప్రసాద్, బాలాజీ, వినోద్, మొదలైన స్థానికులు పాల్గొన్నారు అని విజ్జన శివ తెలియజేశారు.

# తీపర్రులో ఉచిత కంటి వైద్య శిబిరం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామంలో మే 27వ తేదీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.రాజమండ్రికి చెందిన అకిరా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మే 27వ తేదీ మంగళవారం తీపర్రు గ్రామంలో కుందుల నరసింహామూర్తి నాగరత్నం కాకతీయ కమ్యూనిటీ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.
ఈ సందర్భంగా సుమారు 135 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రముఖులు కుందుల గణపతి రావు,కుందుల భూపతి రావు సహాయ సహకారాలతో ఈ క్యాంపు నిర్వహించామని ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. ఈ కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి పండ్లు అందజేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి దాతల సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు.

# గ్రామ వార్డు సచివాలయాల్లో రైస్ కార్డ్డులో మార్పు,చేర్పులకు అవకాశం

- కాల పరిమితి లేకుండా నిరంతర ప్రక్రియగా రైస్ కార్డు సేవలు
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రైస్ కార్డులలో మార్పులు, చేర్పులను గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ దిగువ పేర్కొన్న వాటికి సంబంధించిన సేవలు పొందవచ్చు అని కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేశారు. రైస్ కార్డుల కు సంబంధించి కొత్త బియ్యం కార్డు పొందుటకు, బియ్యం కార్డు విభజన , సాధారణ విభజన ,వితంతువు/వితంతువు విభజన , విడాకుల విభజన (పిల్లలతో) , సింగిల్ మెంబర్ స్ప్లిట్ , వివాహ విభజన), బియ్యం కార్డులో కొత్తగా సభ్యుల చేరిక (పుట్టుక కారణంగా లేదా వివాహం కారణంగా) , బియ్యం కార్డులో సభ్యుల తొలగింపు (మరణ సందర్భాలలో మాత్రమే) , తప్పు ఆధార్ సీడింగ్ యొక్క దిద్దుబాటు (ఒక తప్పుడు వ్యక్తి ఆధార్ మ్యాప్ చేయబడితే ),బియ్యం కార్డులో చిరునామా మార్పు (రైస్ కార్డులో చిరునామా మార్పు అవసరమైతే ),బియ్యం కార్డు సరెండర్ (కార్డు యొక్క స్వచ్ఛంద సరెండర్) వంటి సేవలు మీ సమీపంలోని గ్రామ వార్డు సచివాలయంలో పొందవచ్చు అని పేర్కొన్నారు.
పై సేవలు అందించేందుకు ఎటువంటి కాల పరిమితి విధించలేదనీ, ఈ. ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలో అర్హత కలిగిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రెండవ రోజు జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మంగళవారం స్థానిక డా అల్లూరి రామలింగయ్య ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆవరణలో యోగాంధ్ర యోగ అభ్యాస కార్యక్రమం చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పర్యవేక్షణ లో జిల్లా ఆయుష్ వైద్యులు డా కె రమేష్, సమన్వయ కర్త పి. కాజియా ఆధ్వర్యంలో 25 రోజుల పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ రూపొందించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం తూర్పు గోదావరి జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం స్థానిక ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆవరణలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా సాధన కార్యక్రమాన్ని హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి ఓం కార్, యోగా గురువు ఏ. నాగేశ్వర రావు నేతృత్వంలో అభ్యాస ప్రక్రియ చేపట్టడం జరిగిందని జిల్లా ఆయుర్వేద వైద్యులు డా కె . రమేష్ తెలిపారు.

# జట్లమ్మ తల్లిని దర్శించుకున్న డిసిసిబి చైర్మన్ తుమ్మల



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ జట్లమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా ఈ జాతర మహోత్సవాలలో ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు మరియు దివిలి జనసేన పార్టీ నాయకులు నరాలశెట్టి బాబ్జీరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొన్నారు. దీనికి ముందుగా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ ఆవుపాటి తాతాచారి (వన్నెపూడి) పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన గొల్లప్రోలు శ్రీలలిత మహిళా భజన సమాజం సభ్యులు ఆలయం వద్ద భజన కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొప్పిరెడ్డి నాగబాబు, గోపు వల్లయ్య, యర్రా సత్తిబాబు, వల్లపుశెట్టి రాంబాబు, జట్ల బాబు, పెద్దాపురం జనసేన పట్టణాధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, జనసేన నాయకులు ఓబిలిశెట్టి గుని, కఠారి శ్రీను, కంటిబోయిన ప్రసాద్, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం, ఉపాధ్యక్షులు ఎనుగంటి రామకృష్ణ, కోశాధికారి పంచాది రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, గౌరవాధ్యక్షులు పోతుల వీరన్న చౌదరి, మావిరెడ్డి నెహ్రూ, గోపు సూరిబాబు, బందారు మంగబాబు, ఎలిశెట్టి కామరాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 1యం1బి ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా



## – పాల్గొన్న 350 మందికి పైగా యువ ఉద్యోగ ఆశావహులు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల యువతకు సుమారు 200 ఉద్యోగ అవకాశాలను అందిస్తూ, యంవియన్ జెఎస్ & ఆర్విఆర్ డిగ్రీ కాలేజ్‌తో భాగస్వామ్యంగా 1యం1బి ఉద్యోగ మేళా నిర్వహించబడింది. నైపుణ్య లోపాన్ని తగ్గిస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చే దిశగా ఒక కీలకమైన అడుగు వేస్తూ, ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన 1యం1బి (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) సంస్థ, మాల్కిపురంలోని యంవియన్ జెఎస్ & ఆర్విఆర్ డిగ్రీ కాలేజ్‌తో కలిసి తూర్పు గోదావరి ప్రాంతంలో తొలి 1యం1బి ఉద్యోగ మేళాను మంగళవారం నిర్వహించింది. ఈ ఉద్యోగ మేళా యువ ఉద్యోగార్థులకు ఉపయోగపడే ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి, వివిధ రంగాల్లో కెరీర్ అవకాశాలతో వారిని శక్తివంతంగా మార్చడానికే లక్ష్యంగా నిర్వహించబడింది. ఒక రోజు పాటు కొనసాగిన ఈ ఉద్యోగ మేళాలో కాలేజ్ అధికారి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు మరియు 1యం1బి బృంద సభ్యులు హాజరయ్యారు. మాల్కిపురం, అమలాపురం, నర్సాపురం, భీమవరంలాంటి పట్టణాల నుండి వచ్చిన యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉద్యోగ మేళా ప్రధాన లక్ష్యం, ఆంధ్రప్రదేశ్ యువత, ముఖ్యంగా తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం. తయారీ, రిటైల్, ఎలక్ట్రానిక్స్, టెలికాం, బిఎఫ్ఎస్ఐ, మరియు సేల్స్ వంటి అనేక రంగాల్లో 200కి పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంచబడ్డాయి. అంతేకాకుండా, హాజరైన యువతకు కెరీర్ గైడెన్స్ మరియు నైపుణ్యాభివృద్ధిపై ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడినాయి, ఇవి కార్పొరేట్ వర్క్ కల్చర్ మరియు ఇంటర్వ్యూ సిద్ధతపై విలువైన అవగాహననిచ్చాయి. అనేక మంది అభ్యర్థులుఈ కార్యక్రమంలో ఎంపికయ్యారు, వారు తదుపరి నియామక దశకు ముందుకు వెళ్లనున్నారు. ఎంపికైన అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాలలో నియమించనున్నారు. 1యం1బి వ్యవస్థాపకుడు మానవ్ సుబోధ్ ఈ కార్యక్రమం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ “1యం1బి ఉద్యోగ మేళా యువతకు టాప్ రిక్రూటర్లతో నేరుగా కలిసే అవకాశం కల్పిస్తూ, ఉపాధి అవకాశాలను పెంచే వేదికగా మారింది. దీనితో పాటు, మేము అవసరమైన సోఫ్ట్ స్కిల్స్ మరియు ప్రొఫెషనల్ ట్రైనింగ్‌ను కూడా అందిస్తున్నాం. ఈ కార్యక్రమానికి యువత మరియు కంపెనీల నుండి వచ్చిన విశేష స్పందన నిజంగా ప్రేరణాత్మకంగా ఉంది. జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ సహకారంతో ఇది కేవలం ఆరంభం మాత్రమే తూర్పు గోదావరి యువతకు మరిన్ని అవకాశాలు సృష్టించేందుకు మేము కట్టుబడి ఉన్నాము” అని పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళాల కార్యక్రమం స్థానిక యువతకు స్థిరమైన, మంచి పారితోషికం కలిగిన ఉద్యోగ అవకాశాలను అందిస్తూ, ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది వారిలో దీర్ఘకాలిక కెరీర్ అభివృద్ధిని ప్రోత్సహించనుంది. 1యం1బి త్వరలో ఈ ప్రాంతంలో ఒక ఉద్యోగ సిద్ధత కేంద్రాన్ని కూడా స్థాపించనుంది.

# పోలవరం నిర్వాసితులకు మండలంలో భూములు పరిశీలన





## – తహసీల్దార్ సత్యనారాయణ

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టులో ఇల్లు, భూములు కోల్పోయిన విఆర్ పురం రైతులకు రాజవొమ్మంగి మండలంలో ప్రైవేట్ భూములు పరిశీలించడం జరిగిందని తహసీల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. మంగళవారంస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీపతి, విఆర్ పురం తాహసిల్దార్ సరస్వతి, స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ తంటికొండ లో 120 ఎకరాలు జడ్డంగిలో మూడు చోట్ల 140ఎకరాలు పరిశీలించడం జరిగింది. ఆర్ ఐ చెల్లయ్యమ్మ, అప్పన్న రెడ్డి, విఆర్వోలు, వరదరాజపురం( విఆర్ పురం) నిర్వాసితులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసిన వారికి రాచ మర్యాదలా?



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసినవారికి అధికారులు రాచ మర్యాదలు చేయడం తగదని సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ విమర్శించారు. మారేడుమిల్లి మండలంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఈ నెల 25వ తేదీన మండల తహసీల్దార్ ఏర్పాటుచేసిన మీటింగ్‌లో భూఆక్రమణ దారులకు కుర్చీలు వేసి రాచమర్యాదలు చేయటంపై సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ గిరిజన బిడ్డలపై లేని ప్రేమ గిరిజనేతరులపై ఎందుకని ప్రశ్నించారు. 1/70 షెడ్యూల్ ప్రాంతం గిరిజనులు కోసమా లేక గిరిజనేతరుల కోసమో అధికారులు చెప్పాలన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అడ్డు ఒచ్చిన ప్రతి షాపు, ప్రతి ఇల్లు తొలగించాలని సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో భూ అక్రమణలకు పాల్పడినవారికి ఆఫీస్‌కి పిలిచి మారేడుమిల్లి మండల తహసీల్దార్ కుర్చీలు వేసి కూర్చోబెట్టి రాచమర్యాదలు చేయటం సరికాదన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టాన్ని కాపాడే విధంగా అధికారులు నడవాలన్నారు. అనాదిగా అభివృద్ధికి నోచుకోని గిరిజన బిడ్డలపై లేని ప్రేమ బ్రతుకు తెరువు కోసం వలస వచ్చిన గిరిజనేతరులపై చూపించడం గిరిజన బిడ్డలను అవమానించడమే అవుతుందని ఆమె ఆరోపించారు. రోడ్డు వెడల్పులో భాగంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రతి షాపు, ప్రతి ఇల్లు ఏదైనా సరే తక్షణమే తొలగించాలని సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ తరపున ఆమె డిమాండ్ చేశారు. బ్రతుకు తెరువు కోసం వలస వచ్చిన గిరిజనేతరులు వ్యాపారాల పేరుతో 1/70 చట్టానికి విరుద్ధంగా భూఆక్రమణలు చేసి అధిక మొత్తంలో లాభాలు కూర్చుకుంటూ స్థిరాస్తులను పెంచుకుంటున్నారని, అలాంటి వారికి కుర్చీలు వేసి రాచ మర్యాదలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో విధులు నిర్వహించే ఏ శాఖ అధికారి అయినా గిరిజన బిడ్డలను గౌరవించి వారికి న్యాయం చేసే విధంగా ఉండాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రాంతీయ కమిటీ నాయకులు తీగల శ్రీనివాస్, ఈతపల్లి సిరిమల్లి రెడ్డి పాల్గొన్నారు.

# ఎండియు వాహనాలను కొనసాగించి ఆదుకోవాలని ధర్నా



కాకినాడ, మేజర్ న్యూస్ : ఇంటింటికి రేషన్ సరుకులు అందించే వాహనాలను కొనసాగించి రమణ ఆదుకోవాలని కోరుతూ ఎండియు వాహన యజమానులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఈ వాహనాలను రుణాలపైన కొనుగోలు చేసామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి రేషన్ సరుకులను వృద్ధులకు, వికలాంగులకు, మంచంపై ఉన్నవారి వద్దకు వెళ్లి సరుకులు అందించిన సందర్భాలు ఉన్నాయన్నారు. విజయవాడకు వరదలు వచ్చిన సమయంలో అందించిన తమ సేవలను సీఎం చంద్రబాబు మెచ్చుకున్న సంగతిని వారు గుర్తు చేశారు. తమను కొనసాగించి ఆదుకోవాలని వారు కోరారు. రాష్ట్రంలో 18,500 మంది ఆధారపడి వారి కుటుంబాలతో జీవిస్తున్నారన్నారు. తమను ఆదుకోని పక్షంలో చావే మార్గమని వారు వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి దుర్గాప్రసాద్, సిద్ధాంతుల రవికుమార్, నోయిళ్ళ దుర్గారావు, నక్కా వెంకటరమణ, బుర్ర శ్రీను, తోలెం లోవరాజు, గుర్రాల వెంకటేష్, ఎం. దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## - ఎస్సై చిన్నబాబు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని అమీనాబాద్ కాలనీ గ్రామ శివారున సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిలింత గ్రామానికి చెందిన పాకల లోవరాజు(40) మృత్తి చెందినట్లు జడ్డంగిఎస్ఐ చిన్నబాబు తెలిపారు. బైకులు ఎదురుఎదురుగా వచ్చి డి కొనడంతో చికెలింత గ్రామానికి చెందిన కొచ్చవీర్రాజు, జడ్డంగి గ్రామానికి చెందిన ఎం విజయ్ కుమార్ తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ తెలపారు. ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

## –చైర్ పర్సన్ అలమండ..



**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. మంగళవారం యోగ డే సందర్భంగా నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణలో పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్పర్సన్ సత్యవతి చలమయ్య మాట్లాడుతూ సనాతన ధర్మంలో పూర్వీకులు ఆచరించిన యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చు అన్నారు. అనాదికాలం నుంచి ఋషులు యోగులు భావితరాలకు అనేక మార్గదర్శకాలు అందించారన్నారు. గురుశిక్షణలో యోగాభ్యాసం చేసినట్లయితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరిచేరమన్నారు.

యోగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం చేసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించుకోవాలనిఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా మహిళలుప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శని ప్రార్థనతో సర్వ దోష నివారణ



కాకినాడ, మేజర్ న్యూస్ : శని ప్రార్థన సకల దోషాల నుండి రక్షించేందుకు ఎంతో అవకాశం ఉంటుందని వేద పండితులు యాతగిరి మద్వేష్ అన్నారు. శనేశ్వర జయంతి సందర్భంగా శతాబ్దాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శనేశ్వర విగ్రహానికి మంగళవారం నాడు తైలాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైశాఖ అమావాస్య అందునా మంగళవారం కలిసి రావడం అత్యంత శుభప్రదమైనదని మద్వేష్ అన్నారు. నవగ్రహాలలో అత్యంత ఆరాధనమూర్తిగా ప్రసిద్ధి కెక్కిన శనీశ్వరస్వామి నిత్యాస్మరణీయులని, మనం చేసే ప్రతి కర్మ విజయవంతము అవ్వాలంటే శని ప్రార్థన అవశ్యమని అన్నారు. సూర్య భగవానుని పుత్రునిగా మనం ఆరాధిస్తామని సూర్య దర్శనం ద్వారా మనకు ఆయురారోగ్యము కలుగుతాయని చెప్పారు. నిత్యము నవగ్రహ స్తోత్రం పఠనం చేయడం ద్వారా సకల శుభాలు పొందవచ్చు అన్నారు. జాతకములో ఏలినాటి శని మరియు అర్థాష్టమి శని సంచార సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ కర్మ ఫలాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించి తీరాల్సిందేనని అయితే శనీశ్వర ప్రార్థన ద్వారా ఆ ఉపద్రవాన్ని తగ్గించుకోవడానికి ఎంతో అవకాశం ఉందన్నారు. ప్రతినిత్యము ఆంజనేయస్వామి మరియు విఘ్నేశ్వరులను ప్రార్థించడం ద్వారా శని భగవాన్‌కి ఎంతో ప్రీతికరమని మరియు త్రిమూర్తుల ఆరాధన కూడా ఎంతో అవసరమని చెప్పారు.

చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు గండికోట సుదర్శన్ మాట్లాడుతూ సాగర సంగమ క్షేత్రంలో చంద్రుడు తపస్సు చేసిన ప్రాంతంగా చొల్లంగిని పురాణాలలో ప్రస్తావిస్తారని అంతటి మహిమ కలిగిన ఈ ప్రాంతంలో శని దోష నివారణకు అనేక కార్యక్రమాలను తాము స్వయంగాను మరియు వేద పండితుల సహకారముతో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్నో శతాబ్దాల క్రితం గురు రాఘవేంద్రస్వామి మృత్తిక బృందావనం ఈ ప్రదేశంలో ఉండేదని కారణాంతరాల వల్ల ఆలయ ప్రాంగణంలోకి మార్చడం జరిగిందని అంతటి పవిత్రమైన ప్రదేశంలో శనీశ్వరుని విగ్రహాన్ని ప్రతిష్టించడం మన ప్రాంత భక్తుల అదృష్టంగా సుదర్శన్ ప్రస్తావించారు. గురువుల అనుగ్రహం ద్వారా సకల దేవతల యొక్క అనుగ్రహాన్ని మనం తప్పకుండా పొందవచ్చని అనేక దృష్టాంతరాలు ఉన్నాయని సుదర్శన్ వివరించారు. మంగళవారం సందర్భంగా మీ స్వామికి సింధూరము మరియు తమలపాకు పూజ కూడా విశేషంగా జరిగిందని చెప్పారు. భక్తులు సహకారంతో పుష్పాలంకరణ చేసినట్టు నీవు వివరించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వల్ల ఏ విధమైన ఇబ్బంది లేకుండా దైవదర్శనం చేసుకుని భక్తులు దైవ దర్శనం చేసుకున్నారని చెప్పారు.విశ్రాంత అధ్యాపకులు పన్యాల నరసింహారావు (బుజ్జి) మాట్లాడుతూ చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మధ్య గురువుల మృత్తిక బృందావనాలు ఉండటం గొప్ప అదృష్టంగా ప్రస్తావించారు. ఈ ప్రాంగణంలో ఆంజనేయస్వామి, బృందావనాలు, విఘ్నేశ్వర స్వామి మరియు నాగదేవత విగ్రహాలు ఉండటం మనందరి అదృష్టంగా చెప్పారు.

# ర్యాలీ గ్రామంలో వ్యక్తికి డెంగి వ్యాధి



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని ర్యాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ కుమ్మరపేటకు చెందిన చేయ్యేటి వేణు అనే అతను హైదరాబాద్ నుండి వివాహ కార్యక్రమానికి జ్వరంతో ఈ నెల 5న హాజరై ఐదు రోజులు ఉండి మరల హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ 21న హైదరాబాద్ నుండి కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి అంబులెన్స్‌లో బయలుదేరి వచ్చి చికిత్స పొందుతూన్నాడు. అక్కడ రక్త నమూనాలు సేకరించి డెంగి వ్యాధిగా నిర్ధారించారు. వేణు కుమ్మరిపేటలో ఐదు రోజులు నివాసం ఉన్నందున ఆ పరిసర ప్రాంతాలవారికి కూడా డెంగి వ్యాధి సోకే ప్రమాదం ఉన్నందున విషయం తెలిసిన జిల్లా మలేరియా అధికారి నక్క వేంకటేశ్వర రావు మంగళవారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ సాయి కిరణ్, వారి సిబ్బందితో ఆ ఏరియాలో మూడు వైద్య బృందలను ఏర్పాటు చేసి ఇంటింటికి ఫీవర్ సర్వే చేయించి, పంచాయతీ వారి సహకారంతో నివారణ చర్యలు చేపట్టారు. సూపర్వైజర్ వేంకటేశ్వరరావు, ఎంపిహెచ్‌విఓ సత్యనారాయణ, హెచ్.ఎస్. ప్రసాద్‌రావు, హెచ్‌వి ఏఎన్ఎం యశోధ, దుర్గ పాల్గొన్నారు.

# మెరుగైన జీవనానికి మానసిక,శారీరక ప్రశాంతతకు యోగా



**అమలాపురం, మేజర్ న్యూస్** : నాగరికతకు భారతదేశం పెట్టింది పేరని, యోగా మన వారసత్వ సంపదని యోగా మెరుగైన జీవనానికి మానసిక, శారీరక ప్రశాంతతకు ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి గడియారం స్తంభం వరకు 11వ అంతర్జాతీ య యోగా దినోత్సవం పురస్కరించుకుని మాస్ ర్యాలీని స్థానిక జిల్లా స్థాయి అధికారులు ప్రజలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, ఉపాధి కూలీలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యోగాను ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. నెల రోజులపాటు యోగాంధ్ర-2025 పేరిట విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. యోగ కేవలం వ్యాయామం కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఒక పురాతన అభ్యాసంగా ఉందన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన యోగా, ఆధునిక జీవనశై లిలో ఎదురయ్యే అనేక సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారం ఆసనాలనీ శరీరాన్ని సాగదీయడం ద్వారా కండరాలను బలోపేతం చేసి, శరీరానికి స్థిరత్వాన్ని, సమతుల్యతను అందిస్తుందన్నారు. యోగా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుందన్నారు. సరైన జీర్ణక్రియకు సహాయపడి, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంద న్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందనీ, రక్తపోటును నియంత్రించి గుండె ఆరోగ్యానికి తోడ్పడు తుందన్నారు. యోగా రోగ నిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుందన్నారు. యోగా మానసిక ఒత్తిడిని, ఆందోళ నను తగ్గిస్తుందన్నారు. యోగా నిరంతర సాధనతో మానసిక ప్రశాంతత కలిగిస్తూ భావోద్వేగాన్ని నియంత్రించి ఏకాగ్రతను జ్ఞాపకశక్తిని పెంచుతుందని, యోగా ఆత్మజ్ఞానం వైపు పయ నించడానికి ఒక మార్గమనీ, మనస్సును, శరీరాన్ని, ఆత్మను ఏకం చేస్తుందన్నారు. ఆధునిక పోటి జీవనశైలిలో, యోగాను రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు.

# యోగాతో ఆరోగ్యకర సమాజం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : యోగాతో ఆరోగ్యకర సమాజం సాధ్యమవుతుందని ఎంపిడీవో వెంకట్ రామన్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో యోగాభ్యాసకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో ఉదయం సాయంత్రం గంట సమయం యోగ చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయన్నారు. ఈ యోగ శిక్షణా కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పి.శోభారాణి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడీవో యు.చంద్రశేఖర్, పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, కార్యదర్శులు, అందరు సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# 21వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె మంగళవారానికి 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు, బాసిన భద్రరావు, కె.వెంకటరమణ, వాకాడ భాస్కరరావు, ఆకుల రామకృష్ణ, అయ్యప్ప స్వామి, డి.రాజు, పి.శ్రీనివాస్, జి.సతీష్, గుడిసి నాగేశ్వరరావు, ఎస్.కె.బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులకు స్రంప్ ఇంప్రూవ్మెంట్ సిస్టమ్స్ అవగాహన సదస్సు



**అమలాపురం, మేజర్ న్యూస్** : సురక్షితమైన పద్ధతులతో అధిక దిగుబడిని సాధించేందుకు ఆక్వా రైతులకు స్రంప్ ఇంప్రూవ్మెంట్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఇండియ కన్సల్టెంట్ లక్కరాజు సత్యనారాయణ్ మరియు ఇండియా సేల్స్ హెడ్ శివ ప్రసాద్, టెక్నికల్ హెడ్ నానంగ్ తెలిపారు. హైట్స్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మేలైన పద్ధతుల్లో ఆక్వా సాగుపై ఎస్.ఐ.ఎస్. కంపెనీ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్.ఐ.ఎస్. కంపెనీ ప్రతినిధి లక్కరాజు సత్యనారాయణ్ అధ్యక్షత వహించగా ఇండియా సేల్స్ హెడ్ శివ ప్రసాద్, ఎస్.ఎస్.ఎస్. టెక్నికల్ హెడ్ నానంగ్ హిందార్ట్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆక్వా రైతులకు మేలైన పద్ధతులలో అధిక దిగుబడిని సాధించేందుకు అవసరమైన మెళకులను తెలియజేసారు.

ఈ సందర్భంగా ఎస్.ఐ.ఎస్. ఇండియా కన్సల్టెంట్ లక్కరాజు సత్యనారాయణ్, కంపెనీ టెక్నికల్ హెడ్ నానంగ్ హిందార్తో, మీడియాతో మాట్లాడుతూ ఆక్వా రైతులకు ఎస్.ఐ.ఎస్. కంపెనీ ఎప్పటికప్పుడు ఆక్వా కల్చర్ యాజమాన్య పద్ధతులను తెలియజేసి వారు రైతులు మంచి దిగుబడి సాధించే విధంగా మార్గదర్శనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.ఎస్. సేల్స్ హెడ్ శివప్రసాద్, ఎస్.ఐ. ఎస్. ఫామ్ డేటా ఎనలిస్ట్ డాక్టర్ రిషి, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# ప్రజాసంతృప్తి కొలమానంగా అధికారులు పనిచేయాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కార సరళిలో నాణ్యతకు పెద్ద పీట వేస్తూ ప్రజాసంతృప్తి కొలమానంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా పరిష్కార వేదిక అర్జీలు పెండింగ్ అంశాలు, ఆడిట్ పేరాల పెండింగ్ జిల్లాల వారీగా సమీక్షించారు. అదేవిధంగా ఉద్యోగుల బదిలీలు, జీవో నెంబర్-30 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ-2025, అర్హులందరికీ ఇల్లు, నీటి తీరువ వసూళ్ళు, రీసర్వే అంశాలపై కూడా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సుపరిపాలనను ప్రజలకు చేరువ చేసే దిశగా పిజి ఆర్ఎస్ కార్యక్రమాన్ని తీసుకుని వచ్చిందని తద్వారా ప్రభుత్వ ఆశయ సాధనకు అధికార యంత్రాంగం పాటు పడాలన్నారు. నదీ తీరం వెంబడి ఉన్న గ్రామాలలో ప్రస్తుతం ఉన్న రేవు పాయింట్లు వద్ద భారీ కేడింగులు ఏర్పాటు చేసి ప్రజా భద్రతకై పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు. నది తీరం వెంబడి ప్రజలు విచ్చలవిడిగా నదిలోనికి ప్రవేశించకుండా భద్రతా చర్యలను చేపట్టాలని సూచించారు.

ఫిర్యాదులు ప్రాథమికంగా విచారించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యకు నూటికి నూరు శాతం పరిష్కార మార్గం అత్యంత నాణ్యతతో చూపడం ద్వారా అర్జీలు పెండింగ్ సమస్యలు ఉత్పన్నం కావన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూడాలని, ఒకే అంశంపై అర్జీలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వివరించాలన్నారు. ప్రభుత్వం అర్జీలు పరిష్కారం అయిన వాటిలో కొన్నింటికి యాదృచ్ఛికంగా క్షేత్రస్థాయిలో అర్జీదారులతో మాట్లాడి సంతృప్తి స్థాయిలను ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించడం జరుగుతుందని అటువంటి సందర్భంలో అర్జిదారుడు అసంతృప్తిగా ఉన్నాడని తెలిస్తే మరల అదే అర్జీపై విచారణకు ఆదేశించడం జరుగుతుందన్నారు. అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆది నుంచే అప్రమత్తంగా ఉండి పరిష్కార సరళిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

సిటిజన్ యాక్టివ్ ఆడిట్ పేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నీటి తీరువ వసూళ్లు ముమ్మరం చేయాలని, రీ సర్వే ప్రక్రియలను క్యాలెండర్ ప్రకారం సమాంతరంగా నిర్వహిస్తూ పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఆర్ఓ రాజకుమారి ఏవో విశ్వేశ్వరరావు, ఎస్బిసి పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హోమం



**అన్నవరం,మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానం క్షేత్ర పాలకురాలైన శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ప్రత్యంగిర హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైదిక కమిటీ సభ్యులు పురోహితులు అర్చకుల ఆధ్వర్యంలో జరిపించే ప్రత్యంగిరా హోమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సుదీర్ఘంగా రెండు గంటలపాటు నిర్వహించారు. పూజలో అన్ని రకాల పండ్లు పూజా ద్రవ్యాలు కలిపి మూటగట్టి పూర్ణాహుతితో అగ్ని దేవునికి సమర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర సుబ్బారావు దంపతులు, దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దీక్షలకు ఉపాధ్యాయ సంఘం మద్దతు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆదివాసీ నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు 13వ రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమానికి ఆదివాసి జేఏసీ కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రిలే నిరాహార దీక్షలకు హాజరైన వారికి పూలమాలవేసి స్వాగత ఉపాన్యాసంతో ప్రారంభించారు. రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బుడమల మంగి రెడ్డి మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ టీచర్స్ పోస్టులు మినహాయించి, తక్షణమే నూరు శాతం స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే (టిఏసి)ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి సభ్యులుతో కమిటీతో తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, జీవో నెంబర్ 3కు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అలాగే ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు కారుకోడి గాంధీ మాట్లాడుతూ ఆదివాసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భారత రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూల్డ్ లోని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పేరా-4 ప్రకారం (టి.ఎ.సి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగ పట్టభద్రుల భవిష్యత్తును కాపాడాలని టి.ఏ.సి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులకు మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ రిలే నిరాహార దీక్షలు కార్యక్రమంలో పల్లాల బాలు రెడ్డి, కోసు రామన్న దొర, కోసు ప్రసాద్ దొర, చోడి వెంకటేశ్వర్లు దొర, మడకం లచ్చన్న దొర, కత్తుల రత్న కుమారి, తుర్రం వెంకటేశ్వర్లు దొర, మడకం వీర వెంకట వరప్రసాద్ దొర, చవలం శుభకృష్ణ దొర, ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, కారం రామన్న దొర, పొడియం శ్రీను బాబు దొర, పండా పవన్ కుమార్ దొర, పొడియం పండు దొర తదితరులు పాల్గొన్నారు.

# యోగా గురువుల ద్వారా కార్యాచరణ

**అమలాపురం,మేజర్న్యూస్ :** ప్రభుత్వ సాంఘిక వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో యోగ విద్యను (ఆనాపానం) అభ్యసింపజేసేందుకు స్వచ్ఛంద సంస్థల యోగా గురువుల ద్వారా కార్యాచరణను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా ఎస్సి, బిసి, సంక్షేమ అధికారులు, స్వచ్ఛంద సంస్థల యోగ గురువులతో సంయుక్తంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా విద్య ఆనాపానం జిల్లాలో ఉన్న 8 వసతిగృహ పాఠశాలల్లో యోగ విద్యను అభ్యసిస్తున్న సుమారు 3000 మందికి ఎనిమిది లొకేషన్లో ఉదయం సాయంత్రం యోగ ఆనాపానం నేర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.సంక్షేమ వసతిగృహ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు యోగావిద్యను అభ్యసింపజేసేందుకు యోగా గురువులు ఉదయం సాయంత్రం సెషన్స్ నిర్వహించి యోగ విద్యను పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో యోగ విద్యను ప్రారంభింపజేసి జూలై నాటికి మొదటి సెషన్ పూర్తి చేయాలన్నారు. తదుపరి యోగ గురువులు రెండు నెలలకు ఒకసారి యోగ విద్యను ఫాలో అప్ చేస్తూ పూర్తిస్థాయిలో ఆచరణలోకి తీసుకునే విధంగా చర్యలు గైకొంటారన్నారు. తద్వారా పాఠశాలల్లో శారీరక, మానసిక ప్రశాంతత పట్ల పెద్ద మార్పు ప్రస్ఫుటంగా కనబడి విద్యాభ్యాసానికి ఎక్కువ సమయం వెచ్చించడం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేకూరి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, యోగా గురువులు అమర్, కిషోర్, భాస్కర్, కృష్ణవేణి, మణికంఠ, రమేష్, డిఇఓ షేక్ సలీం బాషా, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి పి.జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఎల్డీఎం కేశవ వర్మ, డ్వామా పిడి మధుసూదన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు కథలు, పుస్తకపఠనంపై అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిగడప సుబ్బారావు, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం, మానసిక ప్రశాంతత

-ఎంపీపీ గోము వెంకటలక్ష్మి



**రాజవొమ్మంగి,మేజర్న్యూస్ :** యోగాతోనే ఆరోగ్యం, మానసిక ప్రశాంతత ఉంటుందని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ సచివాలయం వద్ద ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించగా ఎంపీపీ వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు 15 నిమిషాల పాటు యోగ చేస్తే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు అన్నారు. మండలంలో యోగా కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈరోజు మండలంలోని అన్ని పంచాయతీలలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు యోగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కాకర సంధ్యారాణి, కనిగిరి వీరబాబు, సచివాలయం సిబ్బంది, వెలుగు మహిళలు ఉన్నారు.

# జనసేన ఇంఛార్జి అత్తి సత్యనారాయణపై వేటు



- థియేటర్ల బంద్ పిలుపు వెనుక ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో నిర్ణయం
- కాకినాడ సినిమా హాల్లో తనిఖీలు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** థియేటర్ల బంద్ పిలుపు వెనుక ఉన్నారన్న వార్తల నేపథ్యంలో రాజమండ్రి నగర నియోజకవర్గం జనసేన ఇంఛార్జి అత్తి సత్యనారాయణపై జనసేన వేటు వేసింది. అలాగే అత్తి సత్యనారాయణ పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేసింది.సినిమా థియేటర్ల బంద్ వివాదం నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాజమండ్రి అర్బన్ జనసేన ఇంఛార్జి అత్తి సత్యనారాయణను జనసేన పార్టీ ఇంఛార్జి పదవి నుంచి తప్పించింది. థియేటర్ల బంద్ పిలుపు నిర్ణయంలో భాగస్వాములంటూ తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అత్తి సత్యనారాయణ జనసేన పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటుగా రాజమండ్రి నగర నియోజకవర్గం ఇంఛార్జి బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు జనసేన పార్టీ ఈ మేరకుఒప్రకటనవిడుదల చేసింది. అత్తి సత్యనారాయణపై వచ్చిన ఆరోపణలు నిజమా, అబద్ధమా అని నిరూపించుకునేవరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. మరోవైపు సినిమా హాళ్ల నిర్వహణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలోనూ సినిమా థియేటర్ల బంద్ వివాదం గురించి ప్రస్తావించారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో తాజా పరిణామాలపై చర్చించానన్న పవన్ కళ్యాణ్, ఆవివరాలను తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లాలోనే తొలుత థియేటర్ల బంద్ ప్రకటన వెలువడటం, తదితర అంశాలు కందుల దుర్గేష్, పవన్ కళ్యాణ్ మధ్య చర్చకు వచ్చినట్లు డిప్యూటీ సీఎంవోకార్యాలయం ప్రకటనలో తెలిపింది.థియేటర్ల బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పవన్ కళ్యాణ్‌కు వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు ఉన్న ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని సినీ వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి పవన్ కళ్యాణ్ సూచించారు. బంద్ ప్రకటన వెనక ఉన్న కారణాలు తెలుసుకోవాలని, ఇందుకు కారకుల్లో జనసేన వాళ్లు ఉన్నా కూడా చర్యలకు వెనుకాడవద్దని పవన్ కళ్యాణ్ స్పష్టంచేశారు.ఈక్రమంలో రాజమండ్రి అర్బన్ నియోజక వర్గం జనసేన ఇంఛార్జి అత్తి సత్యనారాయణపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వేటు వేశారు. ఆరోపణలు సత్యమా? అసత్యమా?అని మీరు నిరూపించుకునే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు.డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మంగళవారం రెవెన్యూ అధికారులు, ఎమ్మార్వో, ఆర్డీవో, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో కాకినాడ సినిమా రోడ్డులో ఉన్న చాణిక్య చంద్రగుప్త థియేటర్ల వద్ద తనిఖీలు పెద్దయెత్తున నిర్వహించారు. ఈతనిఖీలలో పెదపూడి,కాజులూరు, తాళ్లరేవు, కరప, కాకినాడ, కాకినాడ రూరల్ ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు

- హ్యూమన్ రైట్స్ వాచ్ అధ్యక్షులు బాలు అక్కిస

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పోలీసులు మానవ హక్కుల ఉల్లంఘన చేయడం అనేది సాధారణంగా కనిపిస్తుందని, మానవ హక్కుల ఉల్లంఘన కాకుండా ఉండాలంటే చట్ట ప్రకారం హక్కుల ఉల్లంఘనకు ఎవరు పాల్పడినా వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా ఐతానగర్, తెనాలి టౌన్, గుంటూరు జిల్లా నడిరోడ్డుపై ముగ్గురు యువకులను పోలీసులు క్రూరత్వంగా వెదురు కర్రలతో కొట్టిన సంఘటనపై వార్తలు ఆధారంగా హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి)కి ఫిర్యాదు చేయడం జరిగిందనిబాలుఅక్కిస పేర్కొన్నారు.దీనిపై ఈకేసు ఎన్‌హెచ్ఆర్‌సి వారు డైరీ నెంబర్ 11900/2025గా ఫిర్యాదు స్వీకరించారు. ఈ సంఘటనకు సంబంధించి ముగ్గురు యువకులను కొట్టిన పోలీసులుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వంలో జూలై 2020 సంవత్సరంలో ప్రకాశం జిల్లా చీరాలలో పోలీసు చర్యలు వలన ఎరిచర్ల కిరణ్ మృతి చెందడంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి)కి ఫిర్యాదు చేయడం జరిగిందని బాలు అక్కిస పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో కిరణ్ మరణానికి కారకులైన పోలీసులపై ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం కేసు నమోదు చేయాలని, కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరామన్నారు.

దీనికి ఉదాహరణగా గతంలో తమిళనాడు రాష్ట్రంలోని సంతాన్ గులము టౌను పోలీస్ స్టేషన్ లో కాస్టోడియాల్ డెత్‌కి గురి అయిన జయరాజు, బెన్నిక్స్ లకు ప్రభుత్వం ఈ కాస్టోడియాల్ డెత్‌కి కారకులైన ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లు, నలుగురు కానిస్టేబుల్స్ మీద ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం ఎన్‌హెచ్ఆర్‌సి ఆదేశాలు మేరకు కేసు నమోదు చేసారన్నారు. అదేవిధంగా కిరణ్ మరణానికి కారకులైన పోలీసులపై ఐపీసీ సెక్షన్ 302 ప్రకారంకేసు నమోదుచేయాలని ఫిర్యాదు చేయగా స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ (న్యూఢిల్లీ) కేసు నం.1518 /2020గా కేసు నమోదు చేసి, కిరణ్ మరణానికి కారకులైన పోలీసులుపై ఐపీసి సెక్షన్ 302 ప్రకారం కేసు నమోదు ఉత్తర్వులు జారీ చేసారన్నారు. అదేవిధంగా తెనాలి నడిరోడ్డు మీద అతి కిరాతంగా మానవ హక్కులు ఉల్లంఘనకు పాల్పడిన పోలీసులపై కేసు నమోదుచేసి విచారణ చేపట్టేలా ఆదేశించవలసిందిగా ఎన్‌హెచ్ఆర్‌సి ను బాలు అక్కిస విజ్ఞప్తి చేశారు.

# జాబ్ మేళాలో 42 మంది ఉద్యోగానికి ఎంపిక

- నియామక పత్రాలు అందజేసిన కంపెనీ ప్రతినిధులు

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో 'సత్యం వాసంశెట్టి ఫౌండేషన్' పర్యవేక్షణలో నిర్వహించిన జాబ్ మేళాలో 42 మంది ఎంపిక అయ్యారు. ఇందులో డబ్ల్యు ఎన్ ఎస్‌లో 11 మంది, కాన్సెంట్రిక్స్ 6 ఫోస్కాన్12,విస్ట్రోన్ 9, సైండ్లెర్ 4మంది ఎంపిక అయ్యారు. ఎంపికైనవారికి కంపెనీ ప్రతినిధులు చేతులు మీదుగా మంగళవారం సాయంత్రం ఉపాధి కార్యాలయంలో నియామక పత్రాలు అందించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతివారం రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో పలు కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్న సంగతి విదితమే. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఉపాధి కల్పన నిరంతర ప్రక్రియగా సాగాలనదే మంత్రి సుభాష్ ఆశయం. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పరశురామ్, మహేష్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, సీఈవో అనిల్ ఉండు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కంపెనీ హెచ్ఆర్ లకు మరియు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్"కు ఉద్యోగ అవకాశం పొందినవారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రమాదంలో గాయపడ్డ విలేఖరికి 'నేను సైతం' సేవా సంస్థ ఆర్థిక సహాయం



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** నేను సైతం అనే స్వచ్ఛంద సేవా సంస్థ నెలకొల్పి ఎంతోమందికి ఆర్థికంగానూ సాంఘికంగానూ ఆహార రూపేనా కూడా సహాయం చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ పేరుకు తగ్గట్లే ఆపదలో ఉన్న మీడియా మిత్రుడు ప్రభాదంలో గాయపడి తీవ్రఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని విషయం తెలుసుకున్న సమస్త సభ్యులు అంబటి కిషోర్ ఆధ్వర్యంలో 52,500 రూపాయలు విరాళాల రూపంలో సేకరించి అమలాపురంలోని హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న యువకుని తల్లికి అందజేశారు. ఆర్థిక సహాయం అందించడం పట్ల వారు 'నేను సైతం' సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి వంశీబెన్ గండ్రోతు దేవి, వీధి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ సేవా సంస్థ ఆర్థిక సహాయం అందజేత



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిని కొమరాజులంక గ్రామానికి చెందిన యర్లగడ్డ చిన్నబాబు అనే అతనికి పెరాలసిస్ స్ట్రోక్ వచ్చి చెయ్యి కాలు పడిపోయినవి. రెండు సంవత్సరాల నుంచి మంచానికి పరిమితమయ్యారు. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడం చేత వారు అక్షయ సేవా సంస్థని ఆర్థిక సహాయం కోరగా మంగళవారం సంస్థ 10,000 రూపాయలు, కే.పావని 1000, దండుప్రోలు విజయ్ 1000, మిరియాల సుబ్బరాజు 500 రూపాయలు, లంకె వెంకటేశులు 500 రూపాయలు మొత్తం 13,000 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యుల చేతుల మీదుగా కొమరాజులంక వారి గృహానికి వెళ్లి అందించారు. దీనికి సహకరిస్తున్న అక్షయ సేవా సంస్థ సభ్యులందరికీ వారు ధన్యవాదము తెలిపారు.

## యోగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది- ఎంపిడిఓ





**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళ వారం ఉదయం యోగాంధ్ర కాంపెయిన్ 2025 లో భాగంగా గ్రామ స్థాయి శిక్షకులకు మాస్టర్ ట్రైనర్లు యోగాపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. పలు ఆసనాల ప్రయోజనాలు, ప్రాణాయామ, ధ్యానం గురించి వివరించారు.ఈకార్యక్రమంలో మండల యోగాంధ్ర కాంపెయిన్ 2025 చైర్మన్ మరియు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, క్రమశిక్షణతో కూడిన జీవన శైలికి దోహదం చేస్తుందన్నారు. ప్రాణాయామ ద్వారా శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఎంఇఓ కిరణ్ బాబు, మాస్టర్ ట్రైనర్లు బి.వి.ఎస్. ప్రసాద్, కె. ఈశ్వరరావు, కె.వెంకటేశ్వర రావు, హెడ్ మాస్టర్, కార్యదర్శులు రాజ్ మోహన్ కుమార్, శ్రీనివాస్, గ్రామస్థాయి ట్రైనర్ లు పాల్గొన్నారు.